**<u>కళాకారులకు రైల్వే కన్షెషన్:</u>**

రాష్ట్రంలోని కళాకారులు, కళా సంస్థలు ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రదర్శనలిచ్చి రావడానికి రైల్వేశాఖ సహాయంతో తెలుగు విశ్వవిద్యాలయం రైల్వే కన్షెషన్ సౌకర్యం కల్పిస్తోంది. రాష్ట్రంలోని ఏ ప్రాంతపు కళాకారులు, సంస్థలైనా సరే తమను సాంస్కృతిక ప్రదర్శనకు ఆహ్వానించిన వారి నుండి లేఖ, ఆహ్వానం ప్రతిని పొందుపరుస్తూ విశ్వవిద్యాలయాన్ని సంప్రదిస్తే ఈ సౌకర్యం అందజేయడం జరుగుతోంది. మొత్తం ప్రయాణానికయ్యే ఖర్చులో 75 శాతం రాయితీ లభిస్తోంది. కళాకారులు ఒకరైనా, బృందంతో సహా వెళ్లినా దేశంలోని ఏ ప్రాంతానికైనా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. కళాకారుల ప్రోత్సాహానికి, సాంస్కృతిక పరివ్యాప్తికి ఈ సౌకర్యం కల్పతరువుగా దోహదపడుతోంది. ఏటా సుమారు 5000 మందికి విశ్వవిద్యాలయం రైల్వే కన్షెషన్ కల్పిస్తోంది.